



గవర్నర్‌పై విహెచ్ ఫైర్

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ పనితీరుపై మరోసారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు తీవ్ర స్థాయిలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన తిరుమలలో డాలర శేషాద్రి పక్కన నిలబడేందుకు సరిగ్గా ఫిట్ అవుతారని వ్యాఖ్యానించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ, గవర్నర్‌పై తనదైన శైలిలో వ్యంగ్యస్త్రాలను సంధించారు. ఆయన పదేళ్ళుగా గవర్నర్‌గా రాష్ట్రానికి చేసింది ఏమీలేదన్నారు. గుళ్ళు, గోపురాలకు తిరగడానికే ఆయన పనికొస్తారని దుయ్యబట్టారు. అందుకే తిరుమలలో గవర్నర్‌కు మంచి పోస్టు ఇవ్వాలని కోరుతూ ఏపీ సిఎం చంద్రబాబుకు ఒక లేఖ కూడా రాయనున్నట్లు తెలిపారు. దీని వల్ల నరసింహన్ రోజు దేవుడి దర్శనంతో అక్కడి వచ్చే వివిఐపిలతో ప్రత్యేకంగా మంతనాలు చేసుకునే వెసలుబాటు లభిస్తుందన్నారు. తెలంగాణలో రెండవ సారి అధికారం చేపట్టిన తరువాత సిఎం కెసిఆర్‌లో గర్వం పూర్తిగా పెరిగిపోయిందని విమర్శించారు. ఈ గర్వాన్ని పెద్దమ్మ తల్లి తప్పనిసరిగా అణిచివేస్తుందన్నారు.

సొంత కరెంట్‌తోనే ధరలు తగ్గుతాయి

సిఎం కెసిఆర్ కృషి ఫలితాలు ఇస్తోంది
కొందరిది తప్పుడు ప్రచారం
జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

మనతెలంగాణ/హైదరాబాద్: విద్యుత్ ఉత్పాదనలో తెలంగాణ స్వయం సమృద్ధి సాధించేందుకు అడుగులు వేగంగా పడుతున్నాయని టాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్ రావు ప్రకటించారు. ఎన్‌టిపిసి విద్యుత్ ధరలకంటే సొంతంగా విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించుకుంటే తక్కువధరకు విద్యుత్ వినియోగంలోకి వస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరిస్తే అంధకారమవుతుందని గత ఉమ్మడి పాలకులు చేసిన హెచ్చరికలను అధిగమించి 24 గంటల విద్యుత్ సరఫరాకోసం సిఎం కెసిఆర్ చేసిన కృషిఫలితాలు ఇస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణపై మొదటినుంచి విషం చిమ్ముతున్న ఒక దినపత్రిక తిరిగి ఆదే భావజాలంతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు తప్పుడు కథనాలు, పిట్టకథలు ప్రచురిస్తుందని దుయ్యబట్టారు. శనివారం ప్రభాకర్‌రావు మీడియాతో మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ఎల్లోమీడియా తప్పుడు కథనాలను ప్రచురిస్తోందన్నారు. ఎన్‌టిపిసి విద్యుత్ కంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పితే తక్కువధరకు విద్యుత్ ప్రజలకు అందు బాటులో ఉంటుందని ప్రభాకర్ రావు చెప్పారు.

నిరంతర విద్యుత్

సమైక్యపాలనలో తెలంగాణ విద్యుత్‌రంగం నిర్లక్ష్యానికి గురికావడంతో రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఉత్పన్నమైన సమస్యలను అధిగమిస్తూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు నిరంతర శ్రమఫలితంగా గృహవినియోగదారులకు, పరిశ్రమలకు, వ్యవసాయరంగానికి నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాచేస్తుండటంతో సహించని ఒకపత్రిక అవాస్తవాలను ప్రచురిస్తుందని దుయ్యబట్టారు. విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శమవుతున్న నేపథ్యంలో ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురించడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం మేరకు ఎన్‌టిపిసిలో నిర్మిస్తున్న థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను మరింతవేగవంతం చేసేందుకు సిఎం కెసిఆర్ కృషిచేస్తూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తున్న తరుణంలో ఉద్దేశపూర్వకంగా ఆ పత్రిక తప్పుడు కథనాలు ప్రచురించి విద్యుత్‌రంగం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తుందన్నారు.

రాష్టంలో సొంతవిద్యుత్ ప్రాజెక్టులుంటే ధర తగ్గుతుంది

తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ఎన్‌టిపిసి 2400 మెగావాట్ల విద్యుత్ సరఫరాచేస్తానంటే అభ్యతరం తెలపలేదని ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. అనేక పర్యాయాలు ఎన్‌టిపిసి తో సిఎం కెసిఆర్, జెన్‌కో అధికారులు సమావేశాలు జరిపారని ఆయన గుర్తుచేశారు. కొత్తప్రాజెక్టులు అవసరం లేదు మాదగ్గర మిగులు విద్యుత్ ఉంది మీకు ఎంత విద్యుత్ అవసరమున్నా కాళేశ్వరంతో పాటు ఇతర ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని ఎన్‌టిపిసి చెప్పింది కానీ ధరల విషయంలో ఆలోచించామన్నారు. ఈ మధ్యనే ఎన్‌టిపిసి 12 వందల మెగా వాట్ల సోలార్ విద్యుత్ యూనిట్‌ను రూ.340 పైసలకు ఇస్తామని ముందుకు రాగా సిఎం కెసిఆర్ అనుమతితో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నట్లు ప్రభాకర్ రావు ప్రకటించారు.ఈ వాస్తవమైన పిరిస్థితులను అభూతకల్పనలు చేసి లేనిపోనివన్నీ కల్పించి ప్రజలను ఒక పత్రిక తప్పుతోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నదని ప్రభాకర్ రావు నిందించారు. ప్రస్తుతం ఎన్‌టిపిసినుంచి కుడ్గి పవర్ ను రూ.5.80 పైసలకు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ఎన్‌టిపిసి కాయంకులం పవర్‌ను రూ.12కు ఇస్తామంటే అంత ఖరీదైన పవర్ అవసరంలేదని ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో సొంత విద్యుత్ ప్లాంట్స్ ఉంటే ఇతర సంస్థలనుంచి అత్యంత ఖరీదుతో విద్యుత్ కొనుగోళు చేయడం తప్పుతుందిని సిఎం కెసిఆర్ చెప్పడంతో పాటు ఆమేరకు ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ప్రభాకర్ రావు తెలిపారు. విద్యుత్ ను సొంత రాష్ట్రంలో ఉత్పత్తిచేస్తే తక్కువ ధరకు సరఫరా చేయవచ్చనే ఉద్దేశంతో దామరచర్ల, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభించినట్లు ప్రభాకర్ రావు వెల్లడించారు. రామగుండం ఎన్‌టిపిసి ప్లాంట్ పూర్తి అయ్యేవరకు విద్యుత్ యూనిట్ ధర రూ.5కు పైగానే ఉంటుందని తెలిపారు. అయితే రాష్ట్రంలోవిద్యుత్ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ రూ.495 నుంచి రూ.5 లోగానే ఉంటుందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ఎన్‌టిపిసి నుంచి తక్కువధరకు విద్యుత్ వస్తుందనేది పూర్తిగా సత్యదూరమని ఆయన వివరించారు. అలాగే భద్రాద్రి విద్యుత్ ప్రాజెక్టు గురించి ప్రభాకర్‌రావు వివరిస్తూ దేశంలోనిర్మిస్తున్న 95 శాతం విద్యుత్ ప్రాజెక్టులు సబ్ క్రిటికల్ ప్రాజెక్టులేనని చెప్పారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాజెక్టుల్లో సూపర్ క్రిటికల్ ప్రాజెక్టులుకూడా ఉన్నాయని తెలిపారు. అయితే మనకు సోలార్ విద్యుత్ ఉత్పాదన ఉండటంతో సూపర్‌క్రిటికల్ ప్రాజెక్టులను బ్యాక్ డౌన్ చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సూపర్ క్రిటికల్ నుంచి సబ్ క్రిటికల్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలకు వెళ్లాల్సివస్తుందని తెలిపారు.

నిరాధారమైన వార్తలకు విలువలేదు

నిరాధారమైన వార్తలు ప్రచురిస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ఒక పత్రిక ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అసత్యవార్తలతో తెలంగాణ ప్రతిష్టను దిగదార్చేందుకుకానీ, ముఖ్యమంత్రి ప్రయత్నాలను అడ్డుకోవాలని కానీ, రామగుండం ఎన్‌టిపిసిని అడ్డుకోవాలని కానీ ప్రయత్నిస్తే విద్యుత్ వినియోగదారులు క్షమించరని ఆయన హెచ్చరించారు.

ఎన్‌టిపిసి థర్మల్ ప్రాజెక్టు పనులను సిఎం సమీక్షిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వార్తలను ప్రచురించి విద్యుత్ రంగాన్ని నిరుత్సాహపర్చాలని చేసే ప్రయత్నం మంచిది కాదని ఆయన హితవు చెప్పారు. 1600 మెగావాట్ల రామగుండం విద్యుత్ ప్లాంట్ తొలిదశలో 800ల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనను చేసేందుకు పనులు జరుగుతున్న నేపథ్యంలో ఒక పత్రిక ఇలాంటి తప్పుడు వార్తను ఎందుకు ప్రచురించాల్సివచ్చిందని ప్రశ్నించారు.

వేగంగా అడవుల పునరుజ్జీవ చర్యలు

- అటవీ శాఖ చర్యలతో పెరుగుతున్న జంతువులు
- వాలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేత
- జంతు ప్రేమికులతో అధికారుల సమావేశం

మన తెలంగాణ / హైదరాబాద్ : తెలంగాణలో అడవుల పునరుజ్జీవన చర్యలు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు. అటవీ శాఖ చేపడుతున్న చర్యల వల్ల కనుమరుగైన జంతువుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దాదాపు గా కనుమరుగైన పలు రకాల జంతువులు నేడు సంఖ్యాపరంగా భారీగానే ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రధానంగా పులులు, అడవి దున్నలతో పాటు ఇతర జంతువులు ఉన్నాయని అటవీశాఖ అధికార యంత్రాంగం వెల్లడించింది. అడవుల పునరుజ్జీవనంతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు సైతం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలోని కవ్వాల్, అమ్రాబాద్ అభయారణ్యాలకు వెళితే చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఈ నెల 11, 12ల్లో కవ్వాల్, అమ్రాబాద్, ఏటూరు నాగారం రక్షిత అటవీ ప్రాంతాల్లో నీటి సౌకర్యాల లభ్యత, జంతువుల సంచారంపై రెండు రోజుల పాటు సర్వే నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న జంతు ప్రేమికులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లలో అటవీశాఖ ఉన్నతాధికారులు శనివారం అరణ్యభవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎండ కాలంలో అడవుల్లో జంతు సంరక్షణ ఏర్పాట్లపై సమీక్షించడంతో పాటు వాలంటీర్ల నుంచి అవసరమైన సలహాలు, సూచనలను స్వీకరించారు. సర్వేలో పాల్గొన్న వారికి అధికారులు ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలను అందజేశారు.

పదోన్నతులు కల్పించాలి

మంత్రి జగదీష్‌రెడ్డికి పిఆర్‌టియు నేతల వినతి

మనతెలంగాణ/హైదరాబాద్ : సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, నియామకాలు చేపట్టాలని పిఆర్‌టియు టిఎస్ కోరింది. ఈ మేరకు శనివారం ఎంఎల్‌సి కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు విద్యాశాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని ఖాళీలలను పదోన్నతుల ద్వా రా భర్తీ చేసి తద్వారా ఏర్పడిన ఖాళీలను టిఆర్‌టి ద్వారా ఎంపికైన అభ్యర్థులచే భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యను అనుగుణంగా రేషనలైజేషన్ ప్రక్రియ జరిపి టిఆర్‌టి నియామకాలు చేపట్టిన తర్వాతనే విద్యావలంటీర్లను విధులలోకి తీసుకోవాలన్నారు. ఆదర్శ, కెజిబివి టీచర్లకు బదిలీలు నిర్వహించాలని, జూన్ 1 కన్నా ముందే పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ బడులకు ఆంగ్లమాధ్యమ అనుమతుల జాప్యా న్ని నివారించాలని, పూర్తిస్థాయిలో అం గన్‌వాడీలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని నేతలు తెలిపారు.

హైదరాబాద్ – విశాఖపట్నం ప్రత్యేక రైలు

మన తెలంగాణ / హైదరాబాద్ : వేసవికాలంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు హైదరాబాద్ టు విశాఖపట్నం టు హైదరాబాద్‌కు రెండు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను రైల్వే అధికారులు శనివారం విడుదల చేశారు. ఈ నెల 24వ తేదీన 07240 నెంబర్ కలిగిన ట్రైన్ హైదరాబాద్‌లో రాత్రి 11:10 గంటలకు బయలుదేరి ఆ తర్వాత రోజు మధ్యాహ్నం 1:45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 25వ తేదీన 07239 నెంబర్ కలిగిన ట్రైన్ విశాఖపట్నంలో సాయంత్రం 5:35 గంటలకు బయలుదేరి ఆ తర్వాత రోజు సాయంత్రం 6:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు ఎసి టు టయర్, త్రి టయర్, స్లీపర్ క్లాస్ కోచ్‌లతో కాజీపేట, రాయనపాడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ రైల్వే స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం : మల్లు రవి

మన తెలంగాణ/హైదరాబాద్ : కేంద్రంలో అధికారంలోకి వచ్చేది నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీయేనని పిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి అభిప్రాయపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 220 సీట్లు సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపి పాలన పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నట్లు ఆరు విడుదల పోలింగ్‌లో ఓటింగ్ సరళి స్పష్టం చేస్తోందన్నారు. నేడు జరిగే తుది దశలోనూ పోలింగ్ కాంగ్రెస్‌కే అనుకూలమన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కూడా కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం దాదాపు తథ్యమన్నారు. తెలంగాణలోనూ తాము ఊహించిన దానికంటే ఒకటి, రెండు సీట్లు ఎక్కువ సాధించనున్నామన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ సృష్టించనున్న ప్రభంజనాన్ని టిఆర్‌ఎస్ పార్టీ ముందుగానే పసిగట్టిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్‌తో సఖ్యత కోరుకుంటున్నారని మల్లురవి వ్యాఖ్యానించారు.

పంచాయతీ ఆఫీసును పేల్చేసిన మావోయిస్టులు

మల్కన్‌గిరి జిల్లాలో ఘటన

మన తెలంగాణ/కొత్తగూడెం : ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లాలోని మావోయిస్టులు ఒక పంచాయతీ కార్యాలయ భవనాన్ని పేల్చేసిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. మల్కాన్‌గిరి జిల్లాలోని మత్లీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారు 40 మంది మావోయిస్టులు తెమురుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పేల్చివేశారు. రాత్రి సమయంలో గ్రిల్‌కు ఉన్న తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించిన మావోయిస్టులు బీరువాలు పగులగొట్టి అందులో రికార్డులన్నీ ధ్వంసం చేసి, మందుగుండు అమర్చి పేల్చివేశారని సమాచారం. ఈ పేలుడు ధాటికి భవనంలోని తలుపులు, కిటికీలు ఊడిపడ్డాయి. అంతేకాకుండా అందులో ఉన్న సామగ్రి మొత్తం పేలుడికి నామారూపాలు లేకుండా పోయాయి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UCSC బ్రాంచ్, హైదరాబాద్

సేఫ్ డిపాజిట్ లాకర్ అద్దెదారులకు ప్రకటన

[illegible]

క్ర. సం.	లాకర్ నెం.	పేరు	లాకర్ రకము	అద్దె బాకీ
1	4/6	[illegible]	[illegible]	2018-19
2.	17/7	[illegible]	పెద్దది	2018-19
3.	[illegible]	ఎ సీతా రామరాజు	పెద్దది	2018-19
4.	6/253	[illegible]	[illegible]	

తేది. 18.05.2019, ప్రదేశము: హైదరాబాద్ సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

tanla తాన్లా సొల్యూషన్స్ లిమిటెడ్
CIN: L72200TG1995PLC021262
నమోదిత కార్యాలయం: తాన్లా టెక్నాలజీ సెంటర్, హైటెక్ సిటీ రోడ్, మాదాపూర్, హైదరాబాద్ - 500081
టెలిఫోన్: + 91-40-40099999, ఫ్యాక్స్: +91-40-23122999,
వెబ్‌సైట్: www.tanla.com ఇ-మెయిల్: investorhelp@tanla.com

సభ్యులకు ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 110 మరియు ఇతర వర్తించు నదుపాయముల క్రింద మరియు కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014తో చదవబడు నదుపాయములను వర్తింపచేస్తూ సెక్యూరిటీస్ & ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 మరియు ఇతర వర్తించు, చట్టములు మరియు రెగ్యులేషన్స్ క్రింద పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసు (నోటీస్)ను పోస్టల్ బ్యాలెట్ ఫారముతో (ఫారం) కలుపుకొని షేర్ హోల్డర్ల నమోదిత ఇ-మెయిల్ చిరునామాలకు ఇ-మెయిల్ ద్వారా మరియు వాటిని ప్రీపెయిడ్ పోస్టేజ్ కవర్‌తో కలిపి భౌతికముగా పంపబడమైనది మరియు ఇతర షేర్ హోల్డర్లకు వారి నమోదిత చిరునామాలకు అనుమతించిన విధంగా షేర్ బదిలీ ఏజెంటు మరియు రిజిస్ట్రార్ ద్వారా నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో నమోదైన వారి పేరుతో పంపబడమైనది మరియు డిపాజిటరీస్ నుండి మే, 10 2019 శుక్రవారం (కటాఫ్ తేదీ)న క్రింద తెలిపిన వ్యాపారమునకు సంబంధించి ఇ-ఓటింగ్‌తో కలుపుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆమోదం కోరుతూ షేర్ హోల్డర్ల ప్రయోజితుల లిస్ట్‌ను అందుకోవడమైనది.

ఇ-ఓటింగ్: కంపెనీ వారు షేర్ హోల్డర్లకు సంక్రమించిన హక్కులను వినియోగించుకొనుచూ ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు చేయుటకు నదుపాయమును కల్పిస్తున్నారు మరియు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో తెలిపినట్లుగా ఇ-ఓటింగ్ సేవలను కార్వీ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (కార్వీ) ద్వారా లావాదేవీలు జరుపవచ్చును. బోర్డు డైరెక్టర్లు మిస్ సుమన్ బిజార్నియా, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీను పోస్టల్ బ్యాలెట్/ఇ-ఓటింగ్ ప్రాసెస్‌ను స్వచ్ఛముగా మరియు పారదర్శకముగా నిర్వహించుటకు స్క్రూటినైజర్‌గా నియమించినారు. పోస్టల్ బ్యాలెట్/ఇ-ఓటింగ్ యొక్క ఫలితాలను కంపెనీ యొక్క నమోదిత కార్యాలయములో 17 జూన్, 2019న ప్రకటించబడును. అంతేగాక సదరు ఫలితములను కంపెనీ యొక్క షేర్లు నమోదైన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు తెలియజేస్తూ మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.tanla.com నందు కూడా అప్‌లోడ్ చేయబడును.

కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క సభ్యులు కాని వ్యక్తులు ఈ నోటీసును కేవలం సమాచారము కొరకు మాత్రమేగా పరిగణించవలెను.

కంపెనీల చట్టము, 2013లోని నదుపాయములను మరియు రూల్స్‌ను పరిశీలిస్తూ వివరములు ఈ క్రింద విధముగానున్నవి.

1) నోటీసులు పంపించుటపై పూర్తయిన తేది శనివారం, 18 మే, 2019న
2) ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ప్రారంభ తేది మరియు సమయం: ఆదివారం 19 మే 2019న ఉ॥ 9.00 గం॥లకు.
3) ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ముగింపు తేది మరియు సమయం: సోమవారం 17 జూన్ 2019న సా॥ 5.00 గం॥ల వరకు.
4) సోమవారం 17 జూన్, 2019న సా॥ 5.00 గం॥ల తరువాత ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు అటు పిమ్మట ఏవైన పోస్టల్ బ్యాలెట్ ఫారములు అందుకున్నట్లయితే రిప్లై అందుకోనట్లుగా పరిగణించి నిర్బంధముగా తిరస్కరించబడును.
5) ఫారంతో కూడిన పోస్టల్ బ్యాలెట్ నోటీసు మరియు ఇ-ఓటింగ్ యొక్క నిబంధనలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.tanla.com మరియు క్వార్వీ వారి వెబ్‌సైట్ అనగా https://evoting.karvy.com నందు కూడా లభ్యమగును, నోటీసు అందుకోని షేర్ హోల్డర్లు పైన తెలిపిన వెబ్‌సైట్ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును లేదా investorhelp@tanla.com. ద్వారా కంపెనీ సెక్రటరీకి వ్రాత పూర్వకముగా కాపీ కొరకు వినతి పత్రమును పంపవచ్చును.
6) ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా ఓటింగ్‌కు సంబంధించి ఏవైన ఫిర్యాదులు/అభ్యర్థనల కొరకు షేర్ హోల్డర్లు క్రింద తెలిపిన చిరునామాలో సంప్రదించవచ్చును. మెస్సర్స్ కార్వీ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (యూనిట్: తన్ల సొల్యూషన్స్ లిమిటెడ్), ప్లాట్ నం. 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500032, ఫోన్: 040-67161585, ఫ్యాక్స్: 040- 2300 1153, ఇ-మెయిల్: evoting@karvy.com

బోర్డు డైరెక్టర్ల ఆదేశానుసారం
సం/- శేషానురాధ ఛావ
VP- లీగల్ & సెక్రటేరియల్

ప్రదేశం: హైదరాబాద్
తేది: మే 18, 2019

FORM NO 15 [See Regulation 34(3)]

భారత ప్రభుత్వము
ఆర్థిక మంత్రిత్వ శాఖ,
ఆర్థిక సేవల శాఖ,
డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్-II కర్ణాటక
జీవన్ మంగళ్ బిల్డింగ్, నెం. 4, రెసిడెన్సీ రోడ్డు, బెంగుళూరు-560025

చరాస్తులను జతపరుస్తూ జారీ చేసిన వారెంట్‌కు సవరణ

R.C.No.11395 of 2017/TRC No.255/2017 IN OA 766/2013

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా & ఇతరులు, బెంగుళూరు- CHBs/దరఖాస్తుదారులు
మధ్య
కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ మరియు ఇతరులు CDs /ప్రతివాదులు

RDB యాక్ట్, 1993లోని సెక్షన్ 25 నుండి సెక్షన్ 28 వరకు వర్తించు విధానములో డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, ప్రిసైడింగ్ ఆఫీసర్, దరఖాస్తుదారు పేరున జారీచేసిన రికవరీ సర్టిఫికెట్ OA నెం. 766/2013 లోని తేది: 21.02.2017న జారీచేసిన ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో కన్సార్టియం బ్యాంకులు సర్టిఫికెట్ డెటార్స్ అనగా (1) కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్, బెంగుళూరు (2) యునైటెడ్ బ్రావరీస్ హోల్డింగ్స్ లిమిటెడ్, బెంగుళూరు (3) డా॥ విజయ్ మాల్యా (4) కింగ్‌ఫిషర్ ఫిన్‌వెస్ట్ (ఇండియా) లిమిటెడ్, బెంగుళూరుల నుండి రుణబకాయిలు రూ. **6203,35,03,879.42** మరియు సాలుకు 11.50 % చొప్పున వడ్డీతో తేది: 25.06.2013 నుండి సంవత్సర వడ్డీతోపై నేటి వరకు వసూలు చేయుటకు సర్టిఫికెట్ డెటార్స్‌కు వ్యతిరేకముగా ఉత్తర్వులు జారీచేయడమైనది.

తేది.22.04.2019తో జతపరుస్తూ ఈ క్రింది సంతకందారు జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం హైదరాబాద్-500049, శంషాబాద్, రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వద్ద పార్క్ చేసిన/ స్టోర్ చేసిన గ్రౌండ్ సపోర్ట్ పరికరములు మరియు వాహనములను జతపరుస్తూ సదరు సర్టిఫికెట్ డెటార్స్‌క్రింద తెలిపిన షెడ్యూల్‌లో పొందుపర్చిన విధముగా గ్రౌండ్ సపోర్ట్ పరికరములైనా 39 ఐటమ్స్ మరియు 17 నెం.ల వాహనములు కలిగి ఉన్నవి. ఐనప్పటికీ అనంతరం సర్టిఫికెట్ డెటార్స్‌కు చెందిన 2 ఇతర గ్రౌండ్ సపోర్ట్ పరికరములలో కలుపుకుని అనగా ఒక అదనపు బ్యాగేజ్ ట్రాలీ మరియు ఒక హై లిఫ్ట్ టుపిన్‌లు కూడా కనుగొని చేర్చడమైనది. కావున తేది.22.04.2019 నాటి అటాచ్‌మెంట్‌కు సవరణ జారీ చేయడమైనది.

చరాస్తుల వివరణ: రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, శంషాబాద్, హైదరాబాద్-500049 వద్ద పార్క్ చేసిన/ స్టోర్ చేసిన (గ్రౌండ్ సపోర్ట్ పరికరములు మరియు వాహనములు)

ఐటం నం.లు	ఐటంల వివరణ-గ్రౌండ్ సపోర్ట్ పరికరములు	పరిమాణము
1	GPU/APU	06
2	STEP LADDER	12
3	BAGGAGE TROLLIES (Original 15 nos)	16
4	BFL	01
5	WATER CART	01
6	TOILET CART	01
7	PUSH BACK	03
8	HIGH LIFT TUPIN (Newly added Item)	01
	మొత్తము	41

ఐటం నెం.లు	ఐటమ్స్ వివరణ-వాహనములు	రిజిస్ట్రేషన్ నెం.లు
1	CREW MINI BUS	AP 09 Y 8561
2	CREW MINI BUS	AP 09 Y 8562
3	CREW MINI BUS	MH 02 XA 9875
4	CREW MINI BUS	MH 02 XA 9912
5	CREW MINI BUS	MH 02 XA 9881
6	SCROPIO	AP 09 BJ 7105
7	SCROPIO	AP 09 BJ 7154
8	TATA PICK UP	MH 02 YA 1905
9	TATA PICK UP	RJ 14 GB 4613
10	MAHINDRA BOLERO (PICK UP)	AP 03 W 6067
11	MAHINDRA BOLERO (PICK UP)	AP 03 W 6068
12	MAHINDRA BOLERO (PICK UP)	AP 09 Y 7738
13	MARUTI ZEN	AP 28 AZ 9139
14	MARUTI ZEN	AP 10 AL 5383
15	MARUTI ZEN	AP 10 AL 5384
16	MAHINDRA TRACTOR	MH 02 B 995
17	MAHINDRA TRACTOR	KA 25 N 6109
	మొత్తము	17 నెం.లు

తేది: 16 మే 2019తో ట్రిబ్యూనల్ యొక్క సీలు వేసి నా ద్వారా జారీచేయడమైనది.
కె. రమేష్
రికవరీ ఆఫీసర్-1,
డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, బెంగుళూరు

సిండికేట్ బ్యాంక్
ప్రాంతీయ కార్యాలయం-I, 6-3-15, (పడమటి బ్లాక్) 2వ అంతస్తు, HMWS & SB బిల్డింగ్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004

స్వాధీనతా ప్రకటన
[(స్థిరాస్తి కొరకు) చట్టం-రూల్-8(1) క్రింద అనుబంధం 4)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద ఈ క్రింది సంతకందారైన సిండికేట్ బ్యాంక్ వారి అధీకృత అధికారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ జారీచేసిన డిమాండు నోటీసుల ప్రకారం రుణగ్రహీతలు మరియు ఆస్తి యొక్క యజమానులు/ హామీదారులను నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం చెల్లించమని కోరడమైనది.

కానీ ఆస్తుల యజమానులు మరియు ఇతరులు సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున ఆస్తి/లు యజమానులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా ఈ క్రింద తెలిపిన ఆస్తిని సదరు చట్టంలోని రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు క్ర.సం. 1 & 2 కొరకు తేది : 17.05.2019న స్వాధీనం చేసుకోవడమైనది.

కావున ప్రత్యేకించి ఆస్తి / ఆస్తుల యజమానులు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే సిండికేట్ బ్యాంక్, బోరబండ బ్రాంచ్ వారికి చెందవలసిన సంబంధిత మొత్తములు మరియు వడ్డీ, ఛార్జీలు షరాలకు దిగువ తెలియజేయబడిన ప్రకారం లోబడి ఉండును.

క్ర.స.1. రుణగ్రహీత పేరు : మెస్సర్స్ రమ్య బేవరేజెస్ & డిస్టిలరీస్, డిమాండ్ నోటీసు తేది.26.02.2019, రావల్సిన బకాయి మొత్తం : రూ.9,96,691.62 పైసలు (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల తొంభై ఒకటి మరియు పైసలు అరవై రెండు మాత్రమే) మరియు వడ్డీ, ఛార్జీలు అదనం.
స్థిరాస్తి వివరణ : వి. రాంమోహన్ ఆస్తి యజమానిగా ఉన్నారు.
1. హైదరాబాద్, బల్కంపేట్, బహాలూల్‌ఖాన్‌గూడ గ్రామం వద్ద సర్వే నెం.25 నందు భాగముగా ఉండి 100 చ॥గజాలు లేదా దానికి సమానమైన 83.6 చ॥మీ॥లు విస్తీర్ణం కలిగి నెం. 7-1-307/14/బి/సి/111 కలిగిన ఇంటి యావదాస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: 25' వెడల్పు రోడ్, తూర్పు: పొరుగువారు, పడమర: ఇ.నెం. 7-1-307/14/బి/సి/111 (భాగము)
2. హైదరాబాద్, బల్కంపేట్, బహాలూల్‌ఖాన్‌గూడ గ్రామం వద్ద సర్వే నెం.25 నందు భాగముగా ఉండి 220 చ॥గజాలు లేదా దానికి సమానమైన 183.92 చ॥మీ॥లు విస్తీర్ణం కలిగి నెం. 7-1-307/14/బి/సి/111 కలిగిన ఇంటి యావదాస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: రోడ్, తూర్పు: పొరుగువారు, పడమర: పొరుగువారు.

క్ర.స.2. రుణగ్రహీత పేరు : అల్లోతుల వెంకట నరసింహ్మా డిమాండ్ నోటీసు తేది. 02.03.2019, రావల్సిన బకాయి మొత్తం : రూ.19,25,796.69 పైసలు (రూపాయలు పంతొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల తొంభై ఆరు మరియు పైసలు అరవై తొమ్మిది మాత్రమే) మరియు వడ్డీ, ఛార్జీలు అదనం.
స్థిరాస్తి వివరణ : అల్లోతుల వెంకట నరసింహ్మా ఆస్తి యజమానిగా ఉన్నారు.
ఎపి, హైదరాబాద్, సైదాబాద్, సంకేశ్వర బజార్ వద్ద ఉన్న సర్వే నెం.632/2 నందు భాగముగా ఉండి ప్లాట్ నెం.4 నందు మున్సిపల్ నెం. 17-1-462/3/ఎ & బి కలిగిన ఆవరణలలో 608 చ॥గజాల విస్తీర్ణం గల భూమి మొత్తం నుండి అవిభాజ్య వాటాగాగల 30 చ॥గజాల విస్తీర్ణం గల భూమితో సహా కార్ పార్కింగ్ మరియు కామన్ ఏరియాలు కలుపుకొని 820 చ॥గజాల సూపర్ బిల్టప్ ఏరియాతో "శ్రీ లక్ష్మీ కళా నిలయం" గా తెలియజేయబడు భవనము నందు 4వ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 401గాగల యావదాస్తి మరియు ఆస్తి మొత్తమునకు సరిహద్దులు: ఉత్తరం: పొరుగు వారి ఆస్తి, దక్షిణం: ఇ.నెం. 17-1-420/1 మరియు 17-1-422, తూర్పు: 30' వెడల్పు రోడ్, పడమర: ఎంపివి సత్యమూర్తికి చెందిన ఇల్లు. ఫ్లాట్ నెం.401కి సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.402, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: స్టైయిర్‌కేస్ మరియు కారిడార్

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది. 17.05.2019 సిండికేట్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్-1, హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలకు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడవచ్చు

ఇ-టెండరు ప్రకటన నం. 16-2019
తేది: 17-05-2019

దిగువ తెలిపిన పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఇంజినీర్/ కో-ఆర్డినేషన్/ గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు
ముగింపు తేది & సమయం:14-06-2019న 15.00 గం.కు

క్ర.నం.1 టెండరు నం: Engg-GTL-Co-ord - 0671 పని వివరణ: గుంతకల్ డివిజన్: 2 సంవత్సరాల కాలవ్యవధి కొరకు Sr.డివిజనల్ మెటీరియల్ మేనేజర్/ గుంతకల్ కొరకు డ్రైవర్‌తో బహుళ వినియోగ వాహనం (MUV) అద్దెకు తీసుకొనుట. ప్రకటించిన విలువ: రూ: 9,36,000/- బయానా: రూ.18,700.00/-, టెండరు ఫారం ధర: రూ.2,000/-

క్ర.నం.2 టెండరు నం: Engg-GTL-Bridges - 0672 పని వివరణ: గుంతకల్ డివిజన్: గుంతకల్ డివిజన్‌లో సౌత్/ సెంట్రల్ అధికార పరిధిలో గర్డర్ బ్రిడ్జ్‌లు, FOBలు మరియు ఇతర స్టీల్ కట్టడాలకు పెయింటింగ్ ప్రకటించిన విలువ: రూ: 35,18,977.6/- బయానా: రూ.70,400.00/-, టెండరు ఫారం ధర: రూ.3,000/-

క్ర.నం.3 టెండరు నం: Engg-GTL-Co-ord - 0673 పని వివరణ: గుంతకల్, గుంతకల్ వద్ద కాలనీ రోడ్లతో సహా గ్రీనరీలకు అభివృద్ధి పనులు. ప్రకటించిన విలువ: రూ: 55,40,840.28./- బయానా : రూ. 1,10,800.00/-, టెండరు ఫారం ధర: రూ.5,000/-

క్ర.నం.4. టెండరు నం. Engg-GTL-Coord-0674 పని వివరణ - గుంతకల్-ఎన్విరాన్‌మెంట్ సంబంధిత పనులు/ ఐటమ్‌లకు సంబంధించి ప్రభాత్‌నగర్ రోడ్‌తో సహా మరియు కొత్త సర్క్యూలేటింగ్ ఏరియాకు జాయినింగ్ మరియు గ్రీనరీల అభివృద్ధి. ప్రకటిత విలువ: రూ. 64,49,304.28. బయానా: రూ. 1,29,000/- టెండరు ఫారం ధర: రూ. 5,000/-

క్ర.నం.5. టెండరు నం. Engg-GTL-సెంట్రల్-0675 పని వివరణ - గుంతకల్ డివిజన్-NDL-GTL సెక్షన్- SSE/ P.వే/ DHNE మరియు SSE/P.వే/ NDL కార్యాలయంలో స్టోర్‌షెడ్‌కు మరమ్మత్తులు. ప్రకటిత విలువ: రూ. 23,56,101.17. బయానా: రూ. 47,100.00 టెండరు ఫారం ధర: రూ. 3,000/-

క్ర.నం.6. టెండరు నం. Engg-GTL-సెంట్రల్-0676 పని వివరణ - గుంతకల్ డివిజన్ -2 సంవత్సరాల కాలానికి DEN/ సెంట్రల్/GTL అధికార పరిధిలో NDL-GTL, NDL-YA, PDL-GY-KDP & DMM-GY & KLU-GTL సెక్షన్లలో ఆపరేటింగ్ అండ్ గ్యాంగ్ స్టాఫ్‌కు త్రాగునీరు సరఫరా - (వివరాలు అనుబంధం ప్రకారం). ప్రకటిత విలువ: రూ. 55,47,416.00. బయానా: రూ. 1,11,000.00 టెండరు ఫారం ధర: రూ. 5,000/-

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు http://ireps.gov.inకు లాగిన్‌కండి.
ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్, పనులు, గుంతకల్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (నిర్మాణం) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కోసం టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ విధానంలో ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.నం. 1 NIT No. టెండర్ నం.: 03-19-20-E-GS-CN-BZA, తేది: 17-05-2019. పని పేరు: గుంటూరు డివిజన్-నడికుడి-శ్రీకాళహస్తి స్టేషన్ల మధ్య కొత్త BG లైన్ నిర్మాణానికి సంబంధించి గుండ్లకమ్మ (70.20 కి.మీ.)-కనిగిరి (153.90 కి.మీ.) సెక్షన్ మధ్య LT పవర్ లైన్ క్రాసింగ్స్ 12 నం.లు మరియు 11kV HTలోని 15 నం.లు 33Kv యొక్క ప్రస్తుత 5 నం. షిఫ్టింగ్ /మార్పులు-విద్యుత్ ఏర్పాట్లు. అంచనా వ్యయం: రూ. 1,88,91,051/- బయానా: రూ. 2,44,500/-, డాక్యుమెంట్ ధర: రూ. 5,000/-, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, ముగింపు తేది: 28-06-2019, 15.00 గంటలకు.

1. బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.inకు లాగిన్ కండి.
2. బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను.
3. టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందుగా పదిహేను రోజులలోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4.టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, నిర్మాణం, విజయవాడ

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. B/E. 29/TrD/Tender/07(2019-20) Dt. 17.05.2019

దిగువ పనుల కోసం దిగువ సంతకందారుచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర.నం.1. టెండరు నం. B/E.29/TrD/ Tender/ 07(19-20) పని వివరణ - విజయవాడ డివిజన్- MCS/ రాజమండ్రి, VTPS/ కొండపల్లి మరియు కాకినాడ పోర్ట్ వద్ద సైడింగ్స్ కోసం CBలు, కంట్రోల్ & రిలే ప్యానెల్స్‌తో విడి ఫీడర్ ఏర్పాటు. సుమారు విలువ: రూ. 1,73,40,594/- బయానా: రూ. 2,36,800/- టెండరు ఫారం ధర: రూ. 5,000/-పూర్తి చేయాల్సిన కాలం: 270 రోజులు.
మూసివేత తేది: 10-06-2019న 15.00 గం.లు

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ TRD, విజయవాడ
A0763

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి